ప్రజాశక్తి

ఆదివారం 25 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





టిడిపి అభ్యర్థులు

ఖరారు

ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 5 చొప్పున స్థానాలకు జాబితా విడుదల

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే టిడిపి, జనసేన పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా విడుదలైంది. కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకుగాను ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు అవనిగడ్డ, పెనమలూరు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. టిడిపి అభ్యర్థులకు సంబంధించి మచిలీపట్నం అసెంబ్లీకి కొల్లు రవీంద్ర, పెడనకు కాగిత కృష్ణప్రసాద్, పామర్రుకు వర్ల కుమార్‌రాజా, గుడివాడకు వెనిగండ్ల రాము, గన్నవరంనకు యార్లగడ్డ వెంకట్రావులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఈజాబితాలో జనసేనకు ఒక్క సీటు కూడా కేటాయించలేదు.

ఎన్‌టిఆర్ జిల్లా	
విజయవాడ పశ్చిమ	గద్దె రామమోహనరావు
విజయవాడ సెంట్రల్	బోండా ఉమామహేశ్వరరావు
జగ్గయ్యపేట	శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)
నందిగామ	తంగిరాల సౌమ్య
తిరువూరు	కొలికపూడి శ్రీనివాసరావు




కృష్ణాజిల్లా	
మచిలీపట్నం	కొల్లు రవీంద్ర
పెడన	కాగిత కృష్ణ ప్రసాద్
గుడివాడ	వెనిగండ్ల రాము
గన్నవరం	యార్లగడ్డ వెంకట్రావు
పామర్రు	వర్ల కుమార్ రాజా




తేలని పరిస్థితి ఏమిటి ?

కృష్ణాజిల్లాలో ఇంకా అవనిగడ్డ, పెనమలూరు అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో అవనిగడ్డ టికెట్ ఆశిస్తున్న మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్, పెనమలూరు టికెట్ ఆశిస్తున్న బోడే ప్రసాద్ పరిస్థితిపై అయోమయంలో పడింది. ఎన్‌టిఆర్ జిల్లాలో తిరువూరు వైసిపి సీటు దక్కని రక్షణనిధి టిడిపిలో చేరి అక్కడి నుండే పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అలాగే ప్రస్తుతం ఇన్చార్జిగా శావల దేవదత్ ఉన్నారు. కానీ వారిద్దరినీ కాదని కొలికపూడి శ్రీనివాస్‌కు టికెట్ కేటాయించడంతో వారు అయోమయంలో కూరుకుపోయారు. ఇక మైలవరం సీటు దక్కని వైసిపి సిట్టింగ్ ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమా పరిస్థితిపై కూడా ఉత్కంఠ నెలకొంది. మైలవరానికి మొదటి జాబితాలో అభ్యర్థిని ప్రకటించలేదు. టిడిపి నేత, (మిగతా 6లో)


దేవినేని ఉమా


బుద్ధా వెంకన్న


రాధా


దేవదత్


మండలి బుద్ధప్రసాద్


బోడే ప్రసాద్

ప్రస్తుతానికి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారైన నియోజకవర్గాలు

1.తిరువూరు : నల్లగట్ల స్వామిదాసు (వైసిపి), కొలికపూడి శ్రీనివాసరావు (టిడిపి)
2.విజయవాడ సెంట్రల్ : వెలంపల్లి శ్రీనివాసరావు (వైసిపి), బొండా ఉమా (టిడిపి)
3.పెడన : ఉప్పాల రాము (వైసిపి), కాగిత కృష్ణ ప్రసాద్ (టిడిపి)
4.మచిలీపట్నం : పేర్ని కిట్టు (వైసిపి) - కొల్లు రవీంద్ర (టిడిపి)

కుప్పకూలిన బూరగడ్డ వేదవ్యాస్



తనకు టికెట్ దక్కలేదని తెలిసి కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ టిడిపి నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ శనివారం ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆయన పెడన టిడిపి టికెట్‌ను ఆశిస్తున్నారు. అయితే అధిష్టానం కాగిత కృష్ణ ప్రసాద్‌ను పెడన అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం చినపాండ్రాక గ్రామ పర్యటనలో ఉండగా ఈ విషయం తెలిసింది. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. అభిమానులతో మాట్లాడుతుండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆయన అనుచరులు పాండ్రాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కోలుకున్నారు. 2004లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఆయన...వై.ఎస్.రాజశేఖరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు. 2008 ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున పోటీచేసి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత వైసిపిలో చేరి 2014లో పెడన అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆయన 2016లో టిడిపిలో చేరారు. 2019లో ఆయనకు టిడిపి టికెట్ దక్కలేదు. ఈసారి ఎన్నికల్లోనూ టికెట్ లేదని తెలియడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు.


మచిలీపట్నం, విజయవాడ ఎంపి అభ్యర్థులపై వీడని ఉత్కంఠ


బాలశౌరి


చిన్ని

వైసిపికి రాజీనామా చేసి జనసేనలో చేరిన మచిలీపట్నం సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరికి ఇంకా టికెట్ ఖరారు కాలేదు. రాష్ట్ర జాబితాలో జనసేనకు మూడు ఎంపి సీట్లు ఇస్తున్నట్లుగా ప్రకటించినా మచిలీపట్నం నుండి ఆయన పేరు ఖరారు కాకపోవడం చర్చనీయాంశమైంది. మరోవైపు ఆయన గుంటూరు, కృష్ణాజిల్లాల్లో పర్యటిస్తూ జనసేన శ్రేణుల్లో అయోమయం సృష్టిస్తున్నారు. ఆదివారం ఆయన పర్యటన వివరాలను ఎంపి కార్యాలయం విడుదల చేసింది. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గుంటూరులోని కార్యాలయం వద్ద అందుబాటులో ఉంటారని, మధ్యాహ్నం 3 గంటల నుంచి రేపల్లె నియోజకవర్గంలోని నగరం మండలం కొలగానివారిపాలెంలో, సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలం టి.కొత్తపాలెంలో జరిగే మాజీ ఎంఎల్ఎ వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణల్లో పాల్గొంటారని ప్రకటించింది. అలాగే విజయవాడ ఎంపి స్థానంపైనా ఇంకా ఉత్కంఠ నెలకొంది. టిడిపి అభ్యర్థిగా ఎంపి కేశినేని నాని సోదరుడు కేశినేని చిన్ని పోటీ చేస్తారని ప్రకటించినా తొలి జాబితాలో ఆయన పేరు ఖరారుకాలేదు. ఒకవేళ బిజెపితో పొత్తుకుదిరితే ఆ స్థానంలో బిజెపి తరపున సుజనా చౌదరి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన రంగంలో ఉంటే చిన్నికి మైలవరం టికెట్ కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

నూజివీడుకు కొలుసు పార్థసారథి



వైసిపి పెనమలూరు సిట్టింగ్ ఎంఎల్ఎ కొలుసు పార్థసారథికి నూజివీడు సీటు దక్కింది. ఆయన పెనమలూరు నుండి గానీ, నూజివీడు నుండిగానీ టిడిపి తరుపున పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. చివరికి నూజివీడు దక్కింది.

నేడు గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష

పకడ్బందీగా ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్, కలెక్టరేట్ (కృష్ణా) : ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో ఆదివారం జరిగే గ్రూప్ - 2 పరీక్షలకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఎన్‌టిఆర్ జిల్లాలో 24,373 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. ఉదయం 9.30 నుంచి 10 గంటల మధ్య అభ్యర్థులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, ట్యాబ్, ఐ-పాడ్, బ్లూటూత్, పేజర్ వంటి ఏ ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి ఉండదు. అభ్యర్థి హాల్ టికెట్‌తోపాటు ఏదైనా ఒరిజినల్ వ్యాలిడ్ ఫొటో గుర్తింపు కార్డు (ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డు, ఓటరు ఐడీ తదితర) తీసుకురావాలి. కమిషన్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై ఫొటో/సిగ్నేచర్ సరిగా కనిపించకుంటే అలాంటి వారు గజిటెడ్ ఆఫీసర్ అటెస్ట్ చేసిన మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకొచ్చి, ఇన్విజిలేటర్‌కు అందజేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు ఏవైనా సందేహాలుంటే కలెక్టరేట్ ఫోన్ నెం.0866 2575833కి ఫోన్ చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సూచించారు.

కృష్ణాజిల్లాలో 51 పరీక్షా కేంద్రాలు



పరీక్ష ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జెసి పి.సంపత్‌కుమార్

17,241 మంది అభ్యర్థులు

కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 51 పరీక్షా కేంద్రాలలో మొత్తం 17,241 మంది అభ్యర్థులు గ్రూప్ 2 ఫిలిమ్స్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి స్పష్టం చేశారు. అభ్యర్థులంతా ముందస్తుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. సమీపంలోని జిరాక్స్, నెట్ సెంటర్లు, ఇతర దుకాణాలు మూసివేస్తామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

తీవ్ర అసంతృప్తిలో వంగవీటి రాధా


వార్త 4లో


పాదయాత్రలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్.బాబూరావు

వీధివీధికీ, గడపగడపకూ సమస్యలే

- మూడో రోజుకు సిపిఎం జన శంఖారావం
- వెంటనే ఇళ్ల పట్టాలిచ్చి, ఇళ్లు నిర్మించాలి : బాబూరావు

వార్త 4లో


మాట్లాడుతున్న గంగాధర్

శాస్త్రీయ ఆలోచనలు పెంచుకోవాలి

ప్రజాశక్తి - తిరువూరు,గంపలగూడెం : భారతదేశ రాజ్యాంగం నిర్దేశించిన మేరకు ప్రతి విద్యార్థి శాస్త్రీయ ఆలోచనలు పెంచు కోవాల్సిన అవసరం ఉందని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్య దర్శి ఎల్.గంగా ధర్ తెలిపారు. గంపలగూడెం గీతాంజలి, లిటిల్ ఏంజెల్స్ ఉన్నత పాఠశాలల్లో సైన్స్ మాసోత్సవంలో భాగంగా శనివారం జెవివి ఆధ్యర్యంలో నిర్వహించిన సైన్స్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే మార్పుల దృష్ట్యా శాస్త్ర సాంకేతిక పరి జ్ఞానాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్ర్యమంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్, ప్రతి నిధులు వై.వెంకటరెడ్డి, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై నిరసన



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాన్ని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని లేని పక్షంలో ప్రజలతో కలిసి గ్రామ గ్రామాన ఆందోళన చేపడ తామని జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరామ్ రాజగోపాల్ హెచ్చరించారు. శనివారం మండలంలోని మల్కాపురం గ్రామంలోని శనివారం మునేరు ఇసుక క్వారీ వద్ద స్థానిక టిడిపి, జనసేన నాయకులు, రైతులతో కలిసి తాతయ్య నిరసన చేశారు. అనంతరం తాతయ్య మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇసుక, మద్యంపై అక్రమంగా సంపాదించిన డబ్బుతోనే రాబోయే ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు. గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తే ఇప్పుడున్న ప్రభుత్వంలో ఇసుక అందటం లేదని పేర్కొన్నారు. ఇసుక అక్రమాలపై కేంద్ర ప్రభుత్వంతో పాటు న్యాయస్థానాలు మొట్టికాయ వేసిన ప్రభుత్వానికి బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు తులసి బ్రహ్మం, కళ్యాణం భాస్కరరావు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. తిరుమల తిరుపతి దేవస్థానం దత్తత దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఎస్.వి.ఎన్.నివత రావు దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి మైలవరం పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కళ్యాణ మండపం ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీఐ. కిషోర్ బాబు పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహించింది.

నందిగామలో ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో శ్రీ శుక శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రథం తిరునాళ్ళు నిర్వహించారు. నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ శివాలయం వద్ద రథోత్సవానికి ముందు నడిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో నందిగామ శివాలయం అభివృద్ధికి రూ.1.30 కోట్లు మంజూరు చేయించామని ఎంఎల్ఏ తెలిపారు. తమ హయాంలో స్వామివారికి ప్రత్యేకంగా రథాన్ని తయారు చేయించామని పేర్కొన్నారు. రానున్న 2, 3 రోజుల్లోనే శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు.

ఇసుక మేటలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - నందిగామ : పల్లగిరి మున్నేరు బ్రిడ్జిపై రెండు వైపులా ఉన్న ఇసుక, మట్టిని తొలగించాలని సిపిఎం నాయకులు శనివారం నందిగామ తహశీల్దారు సరస్వతి, ఆర్అండ్‌బి ఎఇలకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ ఈ నెల 27 నుండి సిలవగిరి మహోత్సవాలు జరగనున్నాయని, మార్చి నెలలో కూడలి దామాలురు మహోత్సవాలు ఉన్నాయని తెలిపారు. ఎక్కువ మంది యాత్రికులు, ప్రజలు ఈ బ్రిడ్జిపైనే వెళ్ళవలసి ఉందని తెలంగాణకి వెళ్లాల్సిన వారు ఎక్కువ మంది ఈ రోడ్డుపై మార్గాలో వెళ్తూ ఉంటారని తెలిపారు. ప్రజలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఎక్కువ యాక్సిడెంట్ కూడా అవుతున్నాయని అన్నారు. తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు. సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, జి.గోపినాయక్, హస్సన్, శ్రీనివాస, ఏవి పాల్గొన్నారు.


అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం (ఇన్‌సెట్‌లో) పేరుకు పోయిన మట్టి, ఇసుక

తిరుమలగిరి రోడ్డు ప్రారంభం



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రూ.75 లక్షలతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ గిరి ప్రదక్షణ రోడ్డును శనివారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తిరుమలగిరి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు గ్రామంలో 3.70 కోట్ల రూపాయలతో అంతర్గత రోడ్లు, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, తిరుమలగిరి నుండి గోపినేనిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం, చిల్లకల్లు తక్షశిల స్కూల్ నుండి గోపినేనిపాలెం వరకు మరొక రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, తిరుమలగిరి గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

1.25 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి నుండి తక్కెళ్ళపాడు వరకు రోడ్డు ప్రారంభం

నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే లక్ష్యంతోనే ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని అనుమంచుపల్లి, రెడ్డి నాయక్ తండ గ్రామాల్లో రూ.3.25 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన తదితర అభివద్ధి ప్రారంభ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అనుమంచిపల్లి గ్రామానికి నాలుగున్నరేళ్ల పాలనలో 22 కోట్ల మేర లబ్ధి చేకూర్చామన్నారు. గంగమ్మ తల్లి గుడికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రెడ్డి నాయక్ తండ గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.కోటితో త్రిపురవరం నుండి రెడ్డినాయక తండా వరకు రోడ్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిగతా రోడ్డు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

కంచికచర్లలో ఎంఎల్ఏ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల, వీరులపాడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండేందుకే కంచికచర్లలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. స్థానిక జుజ్జూరు రోడ్డులో శ్రీ వెంకటేశ్వర టవర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శాసనసభ్యుని కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచికచర్ల కేంద్రంగా కంచికచర్ల, వీరులపాడు మండలాల ప్రజలు, నాయకులకు అందుబాటులో ఉండేలా కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల వినతులు, సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు ఈ కార్యాలయంలో స్వీకరిస్తామన్నారు. అధికారులతో సమీక్ష సమావేశాలు కూడా ఇక్కడే నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యాలయంలో సిబ్బంది ప్రతిరోజూ అందుబాటులో ఉంటారన్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల అభివద్ధిపై దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జున్‌రావు, కంచికచర్ల ఉప సర్పంచ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, నాయకులు పరిటాల రాము, వేల్పుల శ్రీనివాస్, వెలగలేటి బాబు, బుడ్డి సత్యం, తంగెళ్ళమూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా : కొలికపూడి

ప్రజాశక్తి - గంపలగూడెం : దశాబ్దాలు మారినా, తిరువూరు ప్రాంత పరిస్థితులు మారని తీరును మార్చి, అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తానని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. టిడిపి అధిష్టానం శనివారం విడుదల చేసిన తొలి జాబితాలో అమరావతి రాజధాని ఉద్యమ నేత శ్రీనివాస్‌ను తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిన విషయం తెలిసిందే. మొదటిసారిగా గంపలగూడెం తోటమూలలో గల టిడిపి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తాను రాజకీయాలు చేయనని ప్రజా అవసరాల మేరే పనిచేస్తానని తెలిపారు. ఈ తిరువూరు ప్రాంతం వెనకబడి ఉందని దానిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. తన భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల నాయకులతో ఉద్యోగ సంఘాలతో తిరువూరులో మరో 10 రోజుల్లో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేయనున్నట్లు శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగళ్ల వీర రెడ్డి, మండల యువత అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న కొలికపూడి శ్రీనివాసరావు

వికలాంగుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - తిరువూరు : వికలాంగుల ఆత్మీయ సమావేశం తిరువూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగింది. వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వికలాంగులకు రూ.4000 వేలు పెన్షన్ ఇచ్చేందుకు తాను జగన్మోహన్ రెడ్డీ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా తన దష్టికి తీసుకొస్తే క్షణాల్లో పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ సుధారాణి, విక లాంగుల సంక్షేమ సంఘం నాయకులు తీగల ఆంజనేయులు, గద్దల ఆదాం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న స్వామిదాస్

'పది' విద్యార్థులకు అల్పాహారం

ప్రజాశక్తి - గంపలగూడెం: తమ ప్రభుత్వ హయాంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు గంపలగూడెం మండలం మాజీ జడ్పిటిసి సభ్యుడు దిరిశాల వెంకటకృష్ణారావు తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. మార్చి 18 నుండి 30 వరకు జరగనున్న పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

దేవస్థానంలో శాంతి కళ్యాణం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రామలింగేశ్వర నగర్‌లో శ్రీ సాయి అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ జ్యేష్టా దేవి సమేత శనైశ్చర స్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి ఆలయ పండితులు వేదాశ్వీర్వ చనాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గుంటుపల్లి వెంకట్రావుకు నివాళి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 12 వ వార్డులో వ్యాపారవేత్త గుంటుపల్లి శ్రీ హర్ష తండ్రి మాజీ కౌన్సిలర్ గుంటుపల్లి వెంకట్రావు (75) మాష్టారు శనివారం అనారోగ్యంతో మతి చెందారు. మాస్టారు పార్థివదేహానికి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు, శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ అరుణ్ మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి.. వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది.. వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయాల్లోకి వచ్చి 12వ వార్డు కౌన్సిలర్‌గా ప్రజాసేవ చేసి.. వివాదారహితుడిగా పెద్దమనిషిగా, సౌమ్యుడిగా పేరు సంపాదించారని తెలిపారు.



ఇసుక అక్రమ తరలింపును అరికట్టాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల వ్యాప్తంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక తరలింపును అధికారులు వెంటనే అరికట్టాలని టిడిపి నాయకులు తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. పెద్ద కొమెర, తోటమూల, గోసవీడు తదితర రేవుల్లో అక్రమంగా వైసీపీ కార్యకర్తలు ఇసుక తరలిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎడ్లబండ్లను ఆశ్రయించాల్సి వస్తుందని తెలిపారు. నకిలీ కూపన్లతో మండల వ్యాప్తంగా ఇసుక తరలింపు కొనసాగుతుందని, దీనిని వెంటనే అరికట్టాలని, నాయకులు వేముల బాలయ్య, డివి కష్ణారావు, దంతాల బుచ్చి రామయ్య, లు డిమాండ్ చేశారు.

రొయ్యూరులో ఇసుక లారీల అడ్డగింత



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని రొయ్యూరు గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలను గ్రామస్తులు శుక్రవారం రాత్రి అడ్డుకున్నారు. అధికార పార్టీ పెద్ద నాయకుల కనుసనల్లో ఏ అనుమతులు లేకుండా రొయ్యూరు గ్రామంలోని ఇసుకను పెద్దపెద్ద లారీల్లో తరలించక ుపోతున్నారని గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి లారీలను అడ్డుకున్నారు. జనవరి నెల మొదలు వందలాది లారీలలో ఏ అనుమతులు లేకుండా అనునిత్యం కృష్ణానది పాయలోని ఇసుకను పెద్ద పెద్ద మిషన్ ద్వారా లోడు చేసి ఇసుకను తరలించి సొమ్ము చేసుకుం టున్నారు. ఈ ఈ అక్రమ ఇసుక రవాణాపై స్థానిక తహసిల్దారు మూడుసార్లు ఇసుక అక్రమార్కులను నిలువరించిన ఫలితం లేకపోయింది. అధికార పార్టీలోనే పెద్ద నాయకుల అండదండలతో ఇసుకను తరలించి పోతున్నారు. నేషనల్ గ్రీన్ టెక్నాల కు వచ్చిన ఫిర్యాదు మేరకు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ వచ్చి పరిశీలించి వెళ్లినప్పటికీ ఇసుక తరలింపును ఆపలేకపోవడం శోచనీయంగా ఉందని గ్రామస్తులు అనుకుంటున్నారు. ఏ విధమైన అనుమతులు లేకుండా తమ గ్రామంలోని ఇసుకనపల్లి నుంచి పోవడంపై గ్రామస్తులు ఆవేదన చెంది లారీలకు ట్రాక్టర్లను అడ్డుపెట్టి అక్రమ ఇసుక రావాలను ఆపారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏ ఒక్క రెవెన్యూ, పోలీస్ అధికారులు ఇసుక క్వారీ ఘర్షణ వైపు కన్నెత్తి కూడా చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. దీని వెనుక ఉన్న అక్రమం ఏ పార్టీతో ఆలోచనలకు పలువురు గ్రామస్తులు అన్నారు. మరోవైపు మానవత్వం కోణంలో ఆలోచించి ఇసుక లారీ డ్రైవర్ల ఆకలి బాధలు చూడలేక శనివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లారీలను వదిలారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న షేక్ మస్తాన్ వలీ అనే వ్యక్తి నుంచి 10 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తెలిసినవారు ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

ఉచితంగా సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : నిరుపేద విద్యార్థినులకు దాతలు అండగా నిలవడం అభినందనీయమని ఎస్.ఆర్.వై.ఎస్.పి హైస్కూలు పెద్దలు అర్జా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం చల్లపల్లిలోని ఎస్.ఆర్.వై.ఎస్.పి హైస్కూల్లో చదువుకుంటున్న 50 మంది నిరుపేద విద్యార్థులకు అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్న చల్లపల్లి మండలం యార్లగడ్డకు చెందిన ఎన్.కుమార్ – అనిత దంపతులు తమ కుమార్తె భూమి మొదటి పుట్టినరోజు సందర్భంగా రూ.మూడున్నర లక్షలతో 50 సైకిళ్లు ఉచితంగా అందించారు. పేద విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కని విద్యాభ్యాసం చేయాలని సూచించారు. దాత అనిత మాట్లాడుతూ విద్యార్థులు సకాలంలో పాఠశాలకు, తదుపరి కళాశాలకు వెళ్లేందుకు తమ వంతుగా ఈ సహాయాన్ని చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. సుదర్శన ప్రసాద్, ఇంచార్జి రేణుప్రసాద్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లైన్స్ సేవా భవనం నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంట సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం 110 మంది నిరుపేదలకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కార్యదర్శి చలసాని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, క్లబ్ ప్రతినిధులు వైపిసి ప్రసాద్, జంగం మోహన్ రావు, ఎస్ పరమామయ్య, సింగంశెట్టి ఆదినారాయణ, వల్లభనేని వెంకట సుబ్బారావు, పోలవరపు వెంకటరావు, పెరుమల్లు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సిసిరోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో వైసిపి పెడన నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము పాల్గొన్నారు. 'ప్రజా దీవెన" కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా పరిషత్ నిధులు 5 లక్షలు రూపాయలతో వాటర్ ఫిల్టర్ మరమత్తులు, 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపీపీ వెలివిల చిన్నబాబు, మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్, మల్లి శెట్టి రాజబాబు, మత్స్యకార సంఘ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, ముత్యాల నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ద్వారా నాయకత్వ లక్షణాలు

- **కెయు ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి**

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : నేషనల్ సర్వీస్ స్కీమ్- ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. జాతీయ సేవా శిబిరం ఆధ్వర్యంలో యువ సంవదక్ ఇండియా 2047 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. 1972 వ సంవత్సరం నుండి నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు అని, ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కొత్త కార్యక్రమం తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ స్ఫూర్తి తో కోవిద్ సమయంలో తన కుటుంబం తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సిలికాన్ ఆంధ్రా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుచిభోట్ల ఆనంద్ మాట్లాడుతూ దేశాన్ని వదిలి అమెరికాకు వెళ్లి 37 ఏళ్ల దాటినా నేటికీ ఇక్కడ పౌరసత్వాన్ని వదులుకోలేదు అని దేశం పట్ల మాకు వున్న ప్రేమకు కు నిదర్శనమన్నారు. అమెరికాలో రెండు సంవత్సరాలు ఎం ఎస్ కంప్యూటర్స్ చేయడానికి ముందుకు వస్తే సిలికాన్ ఆంధ్రా ఫౌండేషన్ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తాం అని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెంటైజన్ టెక్నాలజీస్ సి ఇ ఓ వంశీ కొట్టే, వాణీ స్వీట్స్ ఎం డి పల్లపోతు దిలీప్, రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణా, డా లక్ష్మి కాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా స్వరూపా, డా కవిత, డా శాంతి కపా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపకులపతి జ్ఞానమణి

లేగదూడల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : లేగ దూడల పట్ల పాడి రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పశు గణాభివృద్ధి సంస్థ ఉప సంచాలకులు డాక్టర్ కే.శ్రీనివాసరావు సూచించారు. చల్లపల్లి మండలం యార్లగడ్డలో శనివారం పశు సంవర్ధక శాఖ, పశు గణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు, పశు కత్రిమ గర్భధారణ కార్యక్రమం నిర్వహించారు. లేగ దూడల అందాల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డీ.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణ బాబు, చల్లపల్లి సబ్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నల్లూరి వెంకట భార్గవ, చల్లపల్లి, మోపిదేవి మండలాల పశు వైద్యాధికారులు డాక్టర్ పీ.మనోజ్, డాక్టర్ ఎం.నంద కిషోర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా యేలిశెట్టి కోటేశ్వరరావు, యార్లగడ్డ గోపాలరావు, తాతా వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావుల లేగ దూడలు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు సాధించాయి. పోటీల్లో పాల్గొన్న 35 లేగ దూడల యజమానులకు బహుమతులు అందచేశారు.



బహుమతులు అందిస్తున్న దృశ్యం

ప్రాంగణ ఎంపికల్లో 15 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ విభాగం పర్యవేక్షణలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 15 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. శనివారం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. బాబూరెడ్డి పర్యవేక్షణలో నలందా విద్యా సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 124 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 30 మంది ఉత్తీర్ణత సాధించారు. మౌఖిక పరీక్షలో 15 మందిని ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో కె యూ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సమన్వయకర్త డాక్టర్ కిషోర్, నలందా విద్యా సంస్థలు హెచ్ ఆర్ విభాగం సమన్వయకర్త లు పాల్గొన్నారు.

విద్యార్థినికి స్కాలర్షిప్ అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : లక్ష్మీపురం గ్రామానికి చెందిన కోట సుజాత అనే విద్యార్థినికి తోట ప్రణవి మెమోరియల్ స్కాలర్షిప్ అందజేశారు. ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన విద్యార్థినిలకు మెరిట్ స్కాలర్షిప్ అందిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది సుజాతకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు శ్యామ్ కిషోర్ నాయుడు రూ.5000 స్కాలర్షిప్ ను శనివారం కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టి కష్ణుడు, తోట నరసింహనాయుడు, సాయి పనీంద్ర, మోపిదేవి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోట సుజాతకు స్కాలర్షిప్ అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

లోక్అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - గుడివాడ : లోక్ అదాలత్ ద్వారానే కేసులు సత్వర పరిష్కారమవుతాయని, కక్షిదారులకు డబ్బు, సమయం కూడా ఆదా అవుతుందని న్యాయమూర్తులు పూర్ణిమ, గాయత్రి, నాగలక్ష్మీలు అన్నారు. శనివారం స్థానిక కోర్టు భవన సముదాయములలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పరిష్కారమైన కేసులు తిరిగి మరో కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. లోక్ అదాలత్ రాజీయైన కేసుల సంఖ్యను చూస్తే ప్రజల్లో దీనిపై మరింత అవగాహన కల్గించాల్సిన అవసరముందన్నారు. దీనికి న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు మరింత కృషి చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మార్చి 9వ తేదీ శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలచర్ల శ్రీనివాస్, లోక్ అదాలత్ కమిటీ సభ్యులు మురళీ, రహ్మతుల్లా, చోరగుడి కుటుంబరావు, మహ్మద్ రఫి, న్యాయవాదులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

దుకాణదారులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ దుకాణాల మరియు సంస్థల చట్టం-1998 ప్రకారం ఉయ్యూరు డివిజన్ కార్మిక శాఖ పరిధిలోని మండలాల్లో గల అన్ని దుకాణాలు, సంస్థలు ఈనెల 29వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అంతకు ముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న సర్టిఫికెట్లు పొందిన వారు వాటిని రెన్యువల్ చేయించుకోవాలని ఉయ్యూరు సహాయ కార్మిక అధికారి కొవ్వూరి రమాదేవి తెలిపారు. శనివారం ఉదయం లేబర్ ఆఫీస్ లో దుకాణాలు మరియు వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి కొవ్వూరి రమాదేవి మాట్లాడుతూ కార్మికా లైసెన్స్ లేని వారు ఈ నెల 29 లోపు సచివాలయంలో లేదా మీసేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.

ఏటూరులో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని 'ఏటూరు' గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 87 శాతం గృహాలకు సంక్షేమ పథకాల ద్వారా మంచి చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకురాలు చుక్కమ్మ మృతి



పెనుగంచిప్రోలు : సిపిఎం అనిగండ్ల పాడు గ్రామ సీనియర్ నాయకు రాలు జంగిలి చుక్కమ్మ (80) శనివారం మృతి చెందారు. సిపిఎం జిల్లా నాయ కులు సిహెచ్. హనుమంతరావు చుక్కమ్మ మృతదేహానికి పార్టీ జండా కప్పి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అనేక పోరాటాలకు ముందుండి నడిపించారని ఆమె లేని లోటు తీరనిదని భవిష్యత్తులో ఆమె చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని కొనసాగిస్తామని అన్నారు. చుక్కమ్మకు నివాళులర్పించిన వారిలో మండల పార్టీ కార్యదర్శి వి.గురవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కందిమల్ల ప్రసాద్, వారికుమారులు నాగమల్లేశ్వరవు, ప్రభాకర్, నాయకులు దారా నాగేశ్వరరావు బి.రాము, మన్నే కృష్ణయ్య, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వెంకట సుబ్బారావుకు నివాళి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఐఒసిఐఎల్ ఎల్ పిజి గ్యాస్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు మాజీ ప్రెసిడెంట్ ఉయ్యూరు వెంకట సుబ్బారావు భౌతిక కాయాన్ని సిఐటియు మహేష్ సందర్శించి నివాళులర్పించారు. ఐఒసిఐఎల్ గ్యాస్ డ్రైవర్ ఉయ్యూరు వెంకట సుబ్బారావు శుక్రవారం సాయంత్రం గ్యాస్ హార్ట్ స్ట్రోక్ రావటంతో మృతిచెందారు. శనివారం కంకిపాడులో వారి స్వగృహంలో భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నూతన పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, వైస్ చైర్మన్ గూడపాటి శేషగిరిరావు, కమిటీ సభ్యులు శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మనది రైతుల ప్రభుత్వం అని మన జగనన్న పాలనలో రైతన్నలకు పెద్దపీట వేశారని అన్నారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభానుని ఘనంగా సత్కరించారు.



వీధి వీధికి, గడపగడపకు సమస్యలే...

మూడో రోజుకు చేరిన సిపిఎం జనశంఖారావం - వెంటనే ఇళ్ల పట్టాలిచ్చి, ఇళ్లు నిర్మించివ్వాలి - బాబూరావు



పాదయాత్రలో కాశీనాథ్, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ : సిపిఎం జన శంఖారావం శనివారం నాటికి మూడవ రోజుకు చేరింది. సెంట్రల్ నియోజకవర్గంలోని 27, 26,1వ డివిజన్లలో ప్రచారం విస్తృతంగా జరిగింది. దుర్గాపురంలోని రజకవీధి, భానునగర్, మాచవరం డౌన్, ఎస్ఆర్ఆర్ కళాశాల, మారుతి నగర్, అల్లూరి సీతారామరాజు రోడ్డు, పడవల రేవు-రెల్లిబజార్, మూడువంతెనలు, లెనిన్‌నగర్, బుడమేరు వంతెన తదితర ప్రాంతాల్లో జనశంఖారావం జరిగింది. కరపత్రాలను పంపిణీ చేస్తూ, సమస్యలను తెలుసుకుంటూ సిపిఎం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నేతలకు ప్రజలు వారు నిత్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు.

ఇళ్ల పట్టాలిచ్చి ఇళ్లు నిర్మించాలి-బాబూరావు : ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ....డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు ఇచ్చి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇప్పించే బాధ్యత మేము తీసుకుంటామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. ప్రధాని మోడీ, సిఎం జగన్మోహన్‌రెడ్డి పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ మోడీ ఎనిమిదేళ్లు, జగన్ ఐదేళ్లు అధికారం వెలగబెట్టినా నేటికీ ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. లబ్దిదారులకు కాగితాలిచ్చి సరిపెట్టారని విమర్శించారు. స్థలాలు చూపలేదన్నారన్నారు. 30లక్షల ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేశామని సీ.ఎం గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ రిజిస్ట్రేషన్లు ఎందుకూ పనికిరానప్పుడు ఉపయోగం ఏముందని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ఇటువంటి గొప్పలే ప్రచారం చేసుకున్నాడన్నారు. మోడీ అయితే దేశంలో అందరికీ ఇల్లు ఇచ్చామని పూర్తి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. జక్కంపూడిలో కట్టిన ఇళ్ళకు 6-7సంవత్సరాల కిందటే 25 వేల నుండి లక్ష రూపాయల వరకు డబ్బు చెల్లించినా, ఇంత వరకు ఇల్లు ఇవ్వలేదని, ఇళ్ళను పూర్తి చేయలేదన్నారు. ముఖ్యమంత్రి మాత్రం 4.5 కోట్ల జనం సొమ్ముతో ప్యాలెస్ నిర్మించుకున్నారు. అదే డబ్బుతో విజయవాడ నగరంలో పేదలందరికీ ఇళ్ళు నిర్మించవచ్చునన్నారు. డిస్నీల్యాండ్ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు ఇచ్చి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇప్పించే బాధ్యత మేము తీసుకుంటామన్నారు. పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో సెంట్రల్ నియోజకవర్గంలో సి.పి.ఎం, వామపక్షాల అభ్యర్థిని గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన కూటమి రాజధాని, రాష్ట్రం అభివద్ధి గురించి పట్టించుకోని బిజెపికి మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేస్తున్నాయి. వారి అధికారం కోసం రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన బిజెపికి కొమ్ము కాయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.సి హెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, బోయి సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు, భూపతి కుమార్ రమణారావు, ఎ.వెంకటేశ్వరరావు, నగర స్థానిక నాయకులు పి.కష్ణమూర్తి, యం. బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.



ట్రాక్టర్ డ్రైవర్‌తో మాట్లాడుతున్న బాబూరావు



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్



మహిళావ్యాపారితో మాట్లాడుతూ...

నిరాశలో దేవదత్తు

ప్రజాశక్తి - తిరువూరు : టిడిపిని తిరువూరు నియోజకవర్గంలో బుజాన వేసుకుని పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన శావాల దేవదత్తును కాదని కొలికపూడి శ్రీనివాసరావును చంద్రబాబు ప్రకటించడం పట్ల టిడి పిలో పలువురు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తు న్నారు. ప్రతి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన దేవదత్తుని పార్టీ వాడుకుని వదిలేసిందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక పక్క శ్రీనివాస రావుకు టికెట్ ఇవ్వటం పట్ల కొంతమంది నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాసరావు అయితేనే తిరువూరు నియోజకవర్గంలో కచ్చితంగా టిడిపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరు వూరు దారా పూర్ణయ్య టౌన్ షిప్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఎన్నికల కార్యాలయంగా ఏర్పాటు చేసిన శ్రీనివాసరావును ఏ.కొండూరు మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. గంపలగూడెం, తిరువూరు, విస్సన్నపేట మండలానికి చెందిన ముఖ్య నాయకులు ఎవరు శ్రీనివాసరావుకు అభినందన తెలిపేందుకు రాకపోవడం పట్ల చర్చ నీయాంశంగా మారింది. దత్తు దగ్గర ఎన్నికల్లో ఖర్చు పెట్టే అంత డబ్బులేదని, అమరావతి రాజధాని ఉద్యమానికి నాయకుడిగా ఉన్న శ్రీనివాసరావుకు ఆర్థిక స్థోమత ఉందని టికెట్ ఇచ్చారని కార్యకర్తలు చెబుతున్నారు. దీనికి తోడు తిరువూరు నియోజవర్గంలోని ఏ కొండూరు విస్సన్నపేట మండలాల్లో గిరిజన ఓట్లు అధికంగా ఉన్నాయని, ఎక్కువమంది వైసీపీకి అనుకూలంగా ఉన్నారని, ఆ ఓటర్లంతా టిడిపికి రావాలంటే గిరిజన ఆడపడుచు అయిన శ్రీనివాసరావు భార్యతో సాధ్యపడుతుందని టిడిపి అధిష్టానం ఆయనకు టిక్కెట్ ఇవ్వడానికి ప్రధాన కారణమని పలువురు నాయకులు తెలిపారు.

మూడేళ్లు కష్టపడ్డా : దేవదత్తు

మూడేళ్ల పాటు ఇన్‌ఛార్జ్‌గా ఉంటూ తిరువూరు నియోజక వర్గంలో టిడిపి అభివృద్ధికి కష్టపడిన తనకు దక్కిన గౌరవం ఇదే అని శావాల దేవదత్తు ఆవేదన వ్యక్తం చేశారు. తిరువూరు పార్టీ కార్యాలయంలో ఉన్న దేవదత్తును మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావుతో మాట్లాడటానికి ఇష్టపడలేదు. శ్రీనివాసరావు మాట్లాడేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. అంతకుముందు ప్రజాశక్తి దత్తును ప్రశ్నించగా చంద్రబాబు గానీ, నాయకులు గానీ తనకు కాకుండా ఏరే వ్యక్తికి ఇస్తున్నామని సంప్రదించకుండా సింపుల్‌గా తనను పక్కన పెట్టారని చెప్పారు. శ్రీనివాసరావుకు సహకరిస్తారా అని ప్రశ్నించగా తనకు ఓట్లే పడవని వాళ్ళు అనుకుంటున్నప్పుడు నా అవసరం ఏముంటుంది అని దత్తు సమాధానమిచ్చారు. దత్తు మాటల్లో చెప్పాలంటే కూరలో కరివేపాకులా వాడుకొని వదిలేసినట్లుగా టిడిపి నాయకులు వ్యవహరించారు.

మైలవరం టిడిపి క్యాడర్లో హైటెన్షన్

ప్రజాశక్తి - మైలవరం, ఇబ్రహీంపట్నం : తెలుగుదేశం, జనసేన పార్టీ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో 94 సీట్ల లిస్టులో మైలవరం లేకపోవడంతో ఉమాకే సీటు అనుకున్న కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. దీంతో మైలవరం నియోజకవర్గ టిడిపి క్యాడర్లో ఇప్పుడు హై టెన్షన్ నెలకొంది. రెండో జాబితాలోనైనా తనకు టికెట్ వస్తుందని ఉమా ఆశిస్తున్నారు. మరోవైపు మైలవరం నియోజకవర్గ టిడిపి సీటు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు ఇస్తున్నారని, అందుకే మైలవరం సీటు ప్రకటించలేదని టిడిపిలోని ఒక వర్గం బలంగా వాదిస్తుంది. వసంత పార్టీలో చేరిన తర్వాత ప్రకటిస్తారని ఊహాగానాలు షికారులు చేస్తున్నాయి. మరోవైపు మైలవరం వైసిపి యాదవులకు ఇవ్వటంతో టిడిపి తరపున నూజివీడు నుండి తప్పించిన ముద్దరబోయిన వెంకటేశ్వరావు యాదవ్ మైలవరం నుంచి పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. దీంతో మైలవరం టిడిపి కేడర్లో సీటు ఎవరికి ఇస్తారు అనే టెన్షన్ ఎక్కువగా కనబడుతుంది. మైలవరంలో టిడిపి జెండా ఎగుర వేయడానికి కార్యకర్తలను కలిసి అందర్నీ సమన్వయ పరచడానికి సమయం కావాలి. కాబట్టి టిడిపి అధినేత చంద్రబాబు త్వరగా మైలవరం సీటు ప్రకటించాలని కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.



జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరామ్ రాజగోపాల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్య పేట అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా శ్రీరాం తాతయ్య పేరు ప్రకటిం చడంపై శనివారం జగ్గయ్యపేట పట్టణంలో కార్యకర్తల సంబరాలు జరుపుకున్నారు. బంగారపు కొట్ల సెంటర్‌లో మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, తెలుగు యువత నేత శ్రీరాం జయరాం, పట్టణ టిడిపి అధ్యక్షుడు మేకా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.



నందిగామ టిడిపి అభ్యర్థిగా తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : నారా చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ప్రవేశ పెట్టిన 2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్న శాసన సభ్యుల తొలి జాబితాలో నంది గామ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేరు టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థినిగా ప్రకటించడంతో శనివారం టిడిపి, జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. తంగిరాల సౌమ్య ఇంటి వద్ద నుంచి రథం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయ, గాంధీ సెంటర్‌లో పెద్ద ఎత్తున బాణాసంచి కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. నందిగామలో సునాయసంగా టిడిపి జెండా ఎగురుతుందని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్స్, టిడిపి నాయకులు ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, శ్రీనివాస చారి పాల్గొన్నారు.

కంచికచర్లలో టిడిపి సంబరాలు..

ప్రజాశక్తి - కంచికచర్ల : నందిగామ నియోజక వర్గం టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేరును టిడిపి అధినేత ప్రకటించటంతో శనివారం కంచికచర్లలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శనివారం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో నందిగామ నుండి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేరు ప్రకటించిన విషయం తెలిసిందే.

గన్నవరంలో టిడిపి హర్షాతిరేకాలు

- నియోజకవర్గ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు



ప్రజాశక్తి - గన్నవరం : వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు పేరును అధిష్టానం ప్రకటించింది. ఆ పార్టీ ఉత్సాహం వెల్లివి రిస్తోంది. నియోజకవర్గంలో తమ పరిస్థితిపై టిడిపి శ్రేణులు గెలుపు అంచనాలు వేసుకుంటున్నాయి. వంశీ వైసిపి చెంతన చేరిన తర్వాత యార్లగడ్డ వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చిన విషయం తెలిసిందే. గన్నవరం టిడిపిలో చేరడంతో బలం పెరిగినట్లు అయింది. ఇక్కడ ఉంటానని, ఇక్కడే రాజకీయం చేస్తానని తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర సాగుతున్న సమయంలో టిడిపి కండువా కప్పుకున్న యార్లగడ్డను అప్పుడే ఇన్చార్జిగా ప్రకటించారు. గన్నవరం నుండి ఆయనే పోటీచేస్తారనే విషయం స్పష్టమైంది. గన్నవరం సీటు కోసం ఎంతో మంది నేతలు ప్రయత్నించినా చివరికి యార్ల గడ్డకు అవకాశం రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఇప్పటికే యార్లగడ్డ నియోజకవర్గం అంతా సుడిగాలి పర్యటన చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను జనంలోకి విస్తతంగా తీసుకువెళ్లడంతో ఆ పార్టీకి పూర్వ వైభవం వచ్చినట్లు అయింది. అంతేగాక ఇక్కడ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోతాయనే అభిప్రాయంతో ఆ పార్టీ శ్రేణులు ఉన్నాయి. టిడిపి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సీట్లలో గన్నవరం ఒకటి. ఉమ్మడి కృష్టా జిల్లాలో ఆ పార్టీ బలంగా ఉన్న స్థానాల్లోనూ ఇదే ముందు వరుసలో ఉంది. 2014, 2019 ఎన్నికల్లో టిడిపి తరపున వల్లభనేని వంశీమోహన్ గెలుపొందారు. 2019లో ఫ్యాన్ గాలి ఉధతంగా వీచిన సమయంలోనూ టిడిపి నుంచి వల్లభనేని వంశీ పోటీ చేసి గెలిస్తే.. ఆయన ప్రత్యర్థిగా వైసిపి నుంచి యార్లగడ్డ వెంకట్రావు పోటీ చేసి కేవలం 280 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఈసారి అభ్యర్థులు వారే అయినా పార్టీలు మాత్రం రివర్స్ అయ్యాయి. అంతేకాదు యార్లగడ్డకు తమ బలంతోపాటు వైసిపిలోని వంశీ వ్యతిరేకుల బలం కూడా కలిసొస్తుందనే టిడిపి అంచనా వేస్తోంది. ఇద్దరి నేతల సామాజిక వర్గం ఒకటే కావడంతో హెూరాహెూరీ పోరు తప్పని పరిస్థితి కనిపిస్తోంది.



బహుమతులు అందుకున్న మహిళా అధ్యాపకులు

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వి వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో అసోసియేషన్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా (ఎంపిటిపిసి) ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఫోరమ్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి సాంస్కతిక కార్యక్రమ పోటీలను శనివారం మహిళా అధ్యాపకులకు నిర్వహించారు. ఫార్మా ఉమెన్స్ లీగ్ -2024 అనే పేరుతో జోన్ 3 పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, ఏలూరు, కష్ణాజిల్లాల పరిధిలో గల ఫార్మసీ కళాశాల మహిళా అధ్యాపకులకు సంగీతం, నత్యం, మహానటి, మరియు ఫ్యాషన్ షో వంటి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాట్యంలో అనుభవం గల పి యస్వస్విని, బి ఉమామహేశ్వరి గుడివాడ కు చెందిన వీరు న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ .లక్ష్మణరావు తో పాటు జోనల్ కోఆర్డినేటర్ పి ఎం ఎం నాగలక్ష్మి వర్మ, విజయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విజయవాడ, ఏపీటీఐ-ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై ఎ చౌదరి, ఎన్నారై ఫార్మసీ కళాశాల, ఆగిరిపల్లి వారు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన అధ్యాపకులకు మెమొంటో, ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ టి ప్రశాంతి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కె అమీనాబీ, డాక్టర్ రవిష, బి సత్య శ్రీ, టి శ్రావణి, ఏ సాయి ధాత్రి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా పెడన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-పెడన : ప్రజా సమస్యలను చర్చించాల్సిన కౌన్సిల్ సమావేశంలో శనివారం మొక్కుబడిగానే సాగింది. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో 27 అంశాలకు ఆమోదం తెలపాల్సి ఉంది. అయితే ప్రతిపక్ష కౌన్సిలర్లు ముగ్గురు మాత్రమే ఉండటంతో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఇష్టారాజ్యాంగ వ్యవహరించారు. 19 వ అంశంపై ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ కింద మూడు సెంట్లు మున్సిపల్ స్థలాన్ని వారి కార్యాలయ అసోసియేషన్ తరపున నిర్మించుకునేందుకు కేటాయించాలని ఇందులో పొందుపరిచారు. అయితే ఈ విషయంపై 12 వ వార్డు కౌన్సిలర్ మట్ట శివ పావని మాట్లాడుతూ అసలు ఈ అంశంలో పొందుపరిచిన సర్వేనెంబర్ మున్సిపాలిటీదా, ప్రైవేట్ వ్యక్తులదా అన్నది విచారణ చేయకుండానే తీర్మానంలో ఆమోదించడం సబాబు కాదన్నారు. అలాగే 21వ అంశం బంటుమిల్లి రోడ్ సెంటర్లో ఉప్పల రాంప్రసాద్ విగ్రహాన్ని అనుమతి వలసిందిగా పొందుపరిచారు. అయితే 14 వ వార్డు చెందిన కౌన్సిలర్ ఇందుకు తాము వ్యతిరేకమని నిరాకరించారు. దీంతో అధికార పార్టీ చెందిన కౌన్సిలర్లు ఆమోదం తెలపాలని చైర్మన్ పై ఒత్తిడి తెచ్చారు. 22వ అంశమైన ఔట్సోర్సింగ్ మున్సిపల్ వర్కర్స్ కు ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున జీతాలు పెంచుతూ పొందుతున్న అంశాన్ని పొందుపరిచారు. ఈ విషయంపై మట్ట శివ పావని మాట్లాడుతూ గత కొంతకాలంగా ఏడుగురు కార్మికులు విధులకు గైహాజరు అవుతున్నారని అలాంటి వారిపై ఏం చర్యలు తీసుకున్నారు చైర్మన్ చెప్పాలని నిలదీశారు. 27 అంశాలతో ముందుపరచిన ఎజెండా కేవలం 21 అంశాల వరకే వివరించిన అనంతరం సమావేశాన్ని ముగించేశారు. ఈ సమావేశం కేవలం 45 నిమిషాలు మాత్రమే నిర్వహించడం ప్రతిపక్ష కౌన్సిలర్ల మిన్నుకుండిపోయారు.



అంశాలపై చైర్మన్ నాగ కుమారిని ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ మట్టా శివ పావని

నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- చల్లపల్లి : రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ విస్తృత కృషి చేస్తున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శనివారం ఉదయం చల్లపల్లిలో రూ.19.98 లక్షలతో నూతనంగా నిర్మించిన స్పెషల్ డ్రైనేజీ శాఖ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. టీడీపీ హయాంలో అభివద్ధి, నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన స్పెషల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని తమ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. వైసీపీ జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు వైసిపి నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు శీరం సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకనాథ్. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి. పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫెర్ని మాధవేంద్రరావు ఎడ్ల జగదీష్ అధికారులు పాల్గొన్నారు.



కార్యాలయం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

హంసలదీవికి పోటెత్తిన యాత్రికులు



సముద్ర స్నానాలు చేస్తున్న భక్తులు

ప్రజాశక్తి-కోడూరు : మాఘ పౌర్ణమి సందర్భంగా రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సాగర తీరానికి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5 గంటల నుండి సుదూర ప్రాంతాలను వచ్చిన భక్తులతో సాగర తీరం ప్రాంతం అంతా కూడా భక్తులతో కిటికిలాడింది. సూర్యోదయంతో సముద్ర స్నానాలను భక్తులు ఆచరించారు. సముద్రతీరం అంతా కూడా భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పుణ్య స్నానాలను ఆచరించిన అనంతరం సముద్రం దగ్గర సూర్య నమస్కారాలు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలను కూడా పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలకు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా కష్ణ నది సంఘమించే ఈ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి అని, ఇటువంటి ప్రదేశంలో స్నానాలను ఆచరించడం చాలా అదష్టంగా భావిస్తున్నామన్నారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ పర్యవేక్షణలో అవనిగడ్డ సిఐ త్రినాథ్ ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, ఘంటసాల, చల్లపల్లి ఎస్సైలు లతో పాటు పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సముద్ర స్నానాలకు తరలివచ్చిన భక్తులు లోతుకి వెళ్లకుండా పాలకాయతిప్ప మెరైన్ సీఐ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మెరైన్ పోలీసులు ఎప్పటికప్పుడు సముద్రం వెంట గస్తి నిర్వహించి భక్తులకు పలు సూచనలు చేశారు. శనివారం హంసలదీవి బీచ్ లో సుమారు 40 వేల మంది భక్తులు వచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు అని అధికారులు తెలిపారు. పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చిన భక్తులకు కోడూరు మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 6000 మందికి పులిహార ప్యాకెట్స్, 7000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కోడూరు ఎస్సై పి.శిరీష, ఎంపీడీవో శ్రీనివాసరావు, హంసలదీవి గ్రామపంచాయతీ కార్యదర్శి యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మత్స్యశాఖ అధికారి వానపల్లి సత్యనారాయణ ఈవోపీఆర్డి నాగరేవతి, ఎప్పటికప్పుడు బీచ్ వద్ద పరిస్థితులను సమీక్షించి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.




పెడనలో 'కాగిత' వర్గం సంబరాలు

ప్రజాశక్తి-పెడన : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా కాగిత కష్ణ ప్రసాద్ పేరును అధిష్టానం ప్రకటించడంతో ఆయన అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. మున్సిపాలిటీ తో పాటు గూడూరు, పెడన, బంటు మిల్లి, కత్తివెన్ను మండలాల్లో డప్పు వాయిద్యాలు, మేళతాళాల, టపాసులు కాల్చి అభిమానులు పండుగలాగా జరుపుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కష్ణ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జనసేన నాయకులను, కార్యకర్తలను కలుపుకుని ముందుకు వెళ్లాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే ఏ పార్టీల ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తదుపరి ప్రణాళికను ప్రకటిస్తామన్నారు

జాబితాలో పేరు ప్రకటించకపోవడంపై మహదానందంగా ఉంది

- మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్



ప్రజాశక్తి-అవనిగడ్డ : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మొదటి జాబితాలో అవనిగడ్డ అభ్యర్థిగా తన పేరు ప్రకటించక పోవడం మహదానందంగా ఉన్నదని మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. టిడిపి జనసేన జాబితా ప్రకటించిన నేపథ్యంలో బుద్ధ ప్రసాద్ పేరు లేకపోవడంతో ఆయనను ఇంటివద్ద పాత్రికేయులు కలవగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పంజరంలోంచి బయటికి వచ్చిన పక్షుల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు పొందినట్లుగా ఉందని తెలిపారు. దయచేసి కార్యకర్తలు నాయకులు ఇది గమనించి వ్యవహరించాలన్నారు. నా ఆలోచనలు నేను నమ్మిన సిద్ధాంతాలు మీకు తెలుసునని పదవుల కోసం పుట్టలేదని, పదవులు లభించినప్పుడు ప్రజలకు మేలు చేయడానికి మన ప్రాంతాన్ని అభివద్ధి చేయడానికి ప్రయత్నించాను తప్ప ఆ పదవులు అడ్డుపెట్టుకొని దోచుకోలేదు దాచుకోలేదు అన్నారు. రాజకీయాలు మన కళ్ళముందే మారిపోయాయని, డబ్బు రాజకీయాలకు ప్రధానమైపోయింది అన్నారు. పరిస్థితులను కార్యకర్తలు ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. దయచేసి వేరే విధంగా ఆలోచించవద్దని పార్టీ కార్యకర్తలకు నాయకులకు బుద్ధ ప్రసాద్ సూచించారు.

కొల్లు రవీంద్రకు ఘనస్వాగతం

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : తెలుగుదేశం ,జనసేన, పార్టీల అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లు శనివారం ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితా లో మచిలీపట్నం నుండి టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో కొల్లు రవీంద్ర పేరు ప్రకటించారు. దీంతో ఆ పార్టీ శ్రేణులు మచిలీపట్నం నియోజకవర్గంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. సీటు దక్కించుకుని మచిలీపట్నం చేరుకున్న రవీంద్ర కు పార్టీ శ్రేణులు గజ మాలతో స్వాగతం పలికారు.



కొల్లు రవీంద్రకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

దేవదత్‌కు మొండిచేయి

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధులు

ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు, విజయవాడ సెంట్రల్, విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజక వర్గాల టిడిపి అభ్యర్థులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. తిరువూరు అభ్యర్థిగా కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ తూర్పు అభ్యర్థిగా సిట్టింగ్ టిడిపి ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, విజయవాడ సెంట్రల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, నందిగామ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పేర్లను ఖరారు చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. వీటిల్లో రెండు ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గాలు. ప్రస్తుతం ఐదు నియోజకవర్గాలకు టిడిపి తమ అభ్యర్థులను ప్రకటించగా, విజయవాడ పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. తిరువూరు నియోజకవర్గానికి కొత్త అభ్యర్థిని ప్రకటించింది. రాజధాని అమరావతి ఉద్యమ జెఎసి చైర్మన్‌గా న్న కొలికిపూడి శ్రీనివాస్ విద్యా వేత్త. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ నుంచి పిహెచ్‌డి చేశారు. పోటీ పరీక్షలకు శిఓణ ఇచ్చే నిపుణుల్లో శ్రీనివాస్ ఒకరు. ఇటీవల చంద్రబాబు సమక్షంలో ఆయన టిడిపిలో చేరారు. చంద్రబాబు అరెస్టు సమయంలో హైదరాబాద్‌లో ఐటి ఉద్యోగులను సమీకరించి ఆందోళనలు నిర్వహించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అంతకు ముందు అమరావతి ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు. ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆయనపై సిబిఐ కేసు నమోదు చేసింది. వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే రక్షణ నిధికి ఈసారి వైసిపి టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన టిడిపిలో చేరి ఆపార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతారని ప్రచారం జరిగింది. ప్రస్తుతం తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా శ్యావల దేవదత్ ఉన్నారు. వీరిద్దరినీ కాదని కొలికిపూడి శ్రీనివాస్‌కు బెర్తు ఖరారు చేయడం విశేషం. విజయవాడ సెంట్రల్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమాతోపాటు మరో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణకు రేస్‌లో ఉన్నట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ సాగింది. అయితే బోండా ఉమానే అభ్యర్థిగా ప్రకటించారు. నందిగామ అభ్యర్థిగా తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట అభ్యర్థిగా శ్రీరామ్ తాతయ్యపేర్లు తొలి నుంచి వినిపిస్తున్నాయి. చివరకు వారికే అధిష్టానం ఖరారు చేసింది.

ఉమాకు చోటేది ?

టిడిపి మొదటి జాబితాలో ఆ పార్టీ కీలక నేత, మాజీ మంత్రి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని ఉమామహేశ్వరరావుకు చోటు దక్కలేదు. దీంతో ఆయన గొల్లపూడిలోని టిడిపి కార్యాలయంలో దేవినేని ఉమా తన అనుచరులతో సమావేశమయ్యారు. అనంతరం మైలవరం సీటు తనదేనని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారోనని ఉత్కంఠ నెలకొంది. టిడిపిలో దేవినేని ఉమాకు ఓ ప్రత్యేకత ఉంది. అంబటి బ్రాహ్మణయ్య తర్వాత ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షునిగా ఉమా దశాబ్దంపాటు ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో జల వనరుల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత విభజిత కృష్ణాజిల్లాకు ఉమాతో సన్నిహితంగా ఉన్న మాజీ ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడుకు టిడిపి పగ్గాలను అప్పగించారు. అయితే తాజా జాబితాలో ఉమా పేరును అధిష్టానం ప్రకటించకపోవడం ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. నియోజకవర్గంలో నిర్వహించిన సర్వే ఆధారంగానే ఆయనను పక్కనపెట్టినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ఉమాకు అనుకూలంగా కేవలం ఏడు శాతం మంది మాత్రమే ఉన్నట్లు ఐవిఆర్‌ఎస్ సర్వేలో తేలినట్లు చెబుతున్నారు. దీంతోపాటు మైలవరం వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్‌కు ఆ పార్టీ ఈసారి ఇన్చార్జి పదవి ఇవ్వకపోవడంతో ఆయన టిడిపిలో చేరతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆయన మరోసారి మైలవరం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీచేస్తారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే మొదటి జాబితాలో ఉమా పేరును ప్రకటించకుండా పక్కనపెట్టారని తెలిసింది.

డబ్బే రాజకీయాలకు ప్రధానమైపోయింది : మండలి బుద్ధప్రసాద్ ఆవేదన

"నా పేరు ప్రకటించనందుకు నేను మహదానందంగా ఉన్నాను. పంజరంలో నుండి బయటకు వచ్చిన పక్షి లాగా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందినట్లు ఉంది. దయచేసి కార్యకర్తలు, నాయకులు గమనించి వ్యవహరించండి. నా ఆలోచనలు, నేను నమ్మిన సిద్ధాంతాలు మీకు తెలుసు. పదవుల కోసం పుట్టలేదు. పదవులు లభించినప్పుడు ప్రజలకు మేలు చేయడానికి, మన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాను తప్ప ఆ పదవులను అడ్డుపెట్టుకుని దోచుకోలేదు, దాచుకోలేదు. రాజకీయాలు మన కళ్లముందే మారిపోయాయి. డబ్బు రాజకీయాలకు ప్రధానమై పోయింది. ఓటరుని కొనుగోలు వస్తువుగా రాజకీయపక్షాలు భావిస్తున్న తరుణంలో ధనవంతుల కోసం అన్వేషిస్తున్న తరుణంలో నాబోటి వాడు ఎన్నికల్లో నిలబడాలని భావించడం కూడా సమంజసం కాదు. పరిస్థితులను కార్యకర్తలు, ప్రజలు అర్థం చేసుకోండి. దయచేసి వేరేవిధంగా ఆలోచించవద్దు" అని మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు.

బోడే ఆశలు గల్లంతు ?

టిడిపి పెనమలూరు ఇన్చార్జిగా ఉన్న బోడే ప్రసాద్‌కు మొదటి జాబితాలో చోటు దక్కలేదు. మరుసటి జాబితాలోనైనా పెనమలూరు సీటును బోడేకే కేటాయిస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. అయితే ఈ సీటు తన కుమారుడికి కేటాయించాలని విజయవాడ మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ కోరుతున్నట్లు తెలిసింది. మరోపక్క దేవినేని చంద్రశేఖర్ పేరు కూడా టిడిపి అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు ఈ నియోజకవర్గం నుండి ఇంకా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. మైలవరం వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ వసంత కృష్ణప్రసాద్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, హీరో కృష్ణ సోదరుడు ఘట్టమనేని పేర్లు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది.

వీరి పరిస్థితి ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎంఎల్‌ఎ వంగవీటి రాధా పరిస్థితి కూడా అర్థంకాకుండా ఉంది. ఆయన సెంట్రల్ నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా అసలు ఆయన పేరే ప్రస్తావనకు రాలేదు. దీంతో ఆయన ఎటువైపు పయనిస్తారోనని ఆయన అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. విజయవాడ పశ్చిమ అభ్యర్థిని ఇంకా ఖరారు చేయకపోవడంతో టికెట్ ఆశిస్తున్న బుద్ధా వెంకన్న, జలీల్‌ఖాన్, నాగుల్ మీరా, ఎంఎస్.బేగ్ అయోమయంలో ఉన్నారు. ఈసీటును జనసేనకు కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇక్కడ జనసేన అభ్యర్థిని కూడా ప్రకటించకపోవడం చర్చనీయాంశంగా మారింది. జనసేన తరపున పోతిన వెంకట మహేష్ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఆయనకూ ఖరారు కాకపోవడంతో జనసేన శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది.

తీవ్ర అసంతృప్తిలో రాధా !

ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావును విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత వంగవీటి రాధా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. ఆయన తీవ్ర నిరాశలో ఉన్నట్లు తెలిసింది. టిడిపి తరుపున సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీచేయాలని అటు బొండా ఉమా, వంగవీటి రాధా తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో ఉమాకు సెంట్రల్ సీటు దక్కింది. గత ఎన్నికల్లో బొండా ఉమా 25 ఓట్ల తేడాతోనే వైసిపి అభ్యర్థి మల్లాది విష్ణు చేతిలో ఓడిపోయారు. గత ఎన్నికల సమయంలోనే రాధా వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చినా టికెట్ దక్కలేదు. ఈసారీ ఆయనకు సీటు లభించకపోవడంతో అసంతృప్తితో ఉన్నారు. బొండా ఉమాకు ఆయన ఏ మేరకు సహకరిస్తారో వేచిచూడాలి. టిడిపి అభ్యర్థులను ప్రకటించిన శనివారం నాడు కూడా రాధా తన అనుచరులతో గుంటూరు వెళ్లి తన తండ్రి వంగవీటి రంగా విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు.

మచిలీపట్నం పార్లమెంట్ స్థానంపై సందిగ్ధం

టిడిపి, జనసేన కూటమి మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిని ప్రకటించకలేదు. మచిలీపట్నం వైసిపి సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరి ఇటీవల జనసేన కండువా కప్పుకున్నారు. ఆయన జనసేన మచిలీపట్నం అభ్యర్థిగా పోటీచేస్తారని ప్రచారం జరిగింది. తాజాగా జాబితాలో బాలశౌరి పేరు లేదు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

● కృష్ణాజిల్లా ఎస్‌పి అద్నాన్ నయీం

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోలీస్ అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సూచించారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 నిర్వహణపై జిల్లా పోలీసు అధికారులకు మూడు రోజుల పాటు పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించి శిక్షణ తరగతులు శనివారం తో ముగిశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవ ంతంగా అమలు పరచాలన్నారు. నియమావళి అమలు పరచడంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువుల, అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చెక్ పోస్ట్ ల వద్ద నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ప్రెసిడెంట్ ఆఫీసర్ అనుమతి లేనిదే పోలింగ్ బూత్ లోనికి వెళ్లరాదన్నారు. పోలింగ్ నిర్వహణపై నిఘా ఉంచి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. భారతీయ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ నిష్పక్షపాతంగా నిజాయితీగా విధులు నిర్వర్తిం చాలన్నారు. గత ఎన్నికలలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని దానికి తగిన విధంగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకొని సమస్యాత్మక ప్రాంతా లపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు ,డిటిసి డిఎస్పి రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి అద్నామ్ నయీం

మీడియాలో రాజకీయ ప్రకటనలకు ఆమోదం తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా లో రాజకీయ ప్రకటనలకు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్-మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుంచి ముందస్తు ఆమోదం పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. త్వరలో జిల్లాలో జరగనున్న ఎన్నికలను పురస్కరించుకొని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలు, చెల్లింపు వార్తలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి చైర్మన్‌గా, మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ ఏఆర్‌ఓ జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖరరావు, సోషియల్ మీడియా నిపుణులుగా ప్రసార భారతి సీనియర్ రిపోర్టర్ కే నవీన్ కుమార్,దూరదర్శన్ విలేకరి ఎస్ సునీల్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార అధికారి ఆర్. రమేష్ చంద్ర, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్. వెంకటేశ్వర ప్రసాద్ సభ్యులుగా ఏర్పాటైంది. ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్, ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్, బల్క్ ఎస్ఎంఎస్లు, వాయిస్ మెసేజ్ లు, సినిమా హాల్లో , ప్రైవేటు ఎఫ్ఎం రేడియోలో, ఈ-వార్తాపత్రికలలో, సోషియల్ మీడియా మొదలైనవాటిలో రాజకీయ ప్రచార ప్రకటనలకు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్-మానిటరింగ్ (ఎంసీఎంసీ) కమిటీ నుంచి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రసారం చేసే ప్రకటనలకు జిల్లా ఎంసీఎంసీ కమిటీ, రాష్ట్ర స్థాయిలో ప్రసారం చేయదలచిన ప్రకటనలకు రాష్ట్ర ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తెలపాల్సి ఉంటుందన్నారు.



సిసి రహదారులు ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నేడు అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందంటే అది మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) వల్లే సాధ్యమైందని వైసిపి పట్టణాధ్యక్షుడు, జిల్లా నాయకుడు గొర్ల శ్రీను, మండలి హనుమంతరావులు అన్నారు. శనివారం స్థానిక 4వ వార్డులోని చిన్నకారుల స్థాండు వద్ద రూ.83 లక్షలు, 17వ వార్డులో గుడ్‌మెన్ పేటలోని వాటర్ ట్యాంక్ వద్ద రూ.82లక్షలతో రావులకొల్లు హైమావతి, సుబ్రహ్మణ్యం, మామిళ్ళ ఏలిషా, రాజేష్‌ల ఆధ్వర్యంలో సిసిరోడ్లకు గొర్ల శ్రీను, మండలి హనుమంతరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బుతో డప్పులు కొట్టించుకునే నాయకులు కొడాలి నానిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొడాలి నాని అభివృద్ధి చేయకపోతే 4సార్లు ఎలా ఎమ్మెల్యేగా గెలుపొందారో తెలియకపోవడం వారి అవివేకతనానికి నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ ఇంజనీర్ బి.విజయదుర్గా, డిఇ ప్రవీణ్ నందివాడ ఎంపిపి పెయ్యల ఆదాం, నాయకులు మలిరెడ్డి రవి, పాలేటి చంటి, వెంపటి సైమన్, రేమల్లి నీలాకాంత్ పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని పొణుకుమాడు గ్రామంలో గంగా పార్వతీ సమేత రాజరాజేశ్వరీ ఆలయం జీవ ధ్వజస్థంభం పునః ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఆరుమళ్ళ వెంకటకష్టారెడ్డి, ఆళ్ళ అనూక్ గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య సేవల్లో జిల్లాకు మొదటి స్థానం

● కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో ఇప్పటివరకు నిర్వహించిన 211 క్యాంపుల్లో సరాసరి ఓపి వైద్య సేవలు అందించడంలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గ్రూప్- 2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణ, రీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ వారి ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ గారి విసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ ఆదివారం జిల్లాలో గ్రూప్ 2 సర్వీసెస్ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహణకు 51 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, జిల్లాలో మొత్తం 17,241 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ప్రగతికి సంబంధించి జిల్లాలో ఇప్పటిదాకా 211 క్యాంపులు నిర్వహించగా 1,03,826 మందికి ఓపీలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కో క్యాంపులో సరాసరి ఓపి 492 మందితో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కంటి వెలుగు కింద 10,296 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డిఆర్ఓ కే. చంద్రశేఖర రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వేంకటేశ్వర రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, ఎస్ఈ పి ఆర్ విజయకుమారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



పల్లెబాటలో పాల్గొన్న వర్ల కుమార్ రాజా

చోరగుడిలో 'పల్లెబాట'

ప్రజాశక్తి-పమిడిముక్కల : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన కూటమి విజయం సాధిస్తుందని పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. శనివారం ఆయన మండలంలోని చోరగుడి, ఆలీ నాకిపాలెంలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ రైతులు పార్టీ అని ఆయన అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సేవకుడుగా తాను పనిచేస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కా శ్రీనివాసరావు, కందిమల్ల సుబ్రహ్మణ్యం, కత్తిక నాగేశ్వరావు , సిహెచ్ నాని, ఆలీ, అబ్బాస్ పాల్గొన్నారు.



చాగంటిపాడులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-ఉంగుటూరు : యువతకు ఉపాధి కల్పన టిడిపి బాధ్యతని తెలుగుదేశం పార్టీ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చాగంటిపాడు, నందమూరు గ్రామాలలో పాల్గొన్న వెంకట్రావు గడపగడపకు వెళ్లి టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేయనున్న ఆరు పథకాల గురించి వివరించారు. అదేవిధంగా గ్రామాలలో ఉన్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆరుమళ్ళ వెంకటకష్టారెడ్డి ,ఆళ్ళ అనూక్, జనసేన పార్టీ అధ్యక్షులు బర్మా భాస్కర్, తెలుగు మహిళా నాయకులు మండవ రమ్యకృష్ణ, మేడేపల్లి రమ పాల్గొన్నారు.



వైసిపితోనే సంక్షేమం సాధ్యం : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని అమీనాపురం గ్రామంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీనాపురం గ్రామ అభివృద్ధి కట్టుబడి ఉన్నామని అన్నారు. వీరంకి సచివాలయం నిర్మాణం, మండలంలో నాడు నేడు ద్వారా పాఠశాలల నిర్మాణం వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరంకి శివవరప్రసాద్, కొడమంచిలి మహేష్, పాతూరి చంద్రపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : లయన్స్ క్లబ్ కంకిపాడు, మధు 'వాకర్స్ కంకిపాడు ఆధ్వర్యంలో కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామంలో అంబేద్కర్ భవనం వద్ద లయన్ వాకర్ మద్దుల గోవింద రావు, లయన్ వాకర్ అధ్యక్షులు కె నాగ మల్లేశ్వర రావు ఆధ్వర్యంలో 200 మంది పేదలకు ఉచితంగా దుస్తులు, పళ్ళు పంచిపెట్టారు.



నిలిచిన పాఠశాల భవన నిర్మాణాలు

● విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఆధునికరణ లో భాగంగా నాడు-నేడు పథకం ద్వారా చేపట్టిన నూతన నిర్మాణ పాఠశాల భవనాలు నిధులు అందక నిర్మాణం నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో నాడు నేడు పథకం ద్వారా ఫేజ్ వన్ లో 20 స్కూళ్లకు మేజర్, మైనర్ రిపేర్లు చేసి రంగులు వేసి ఆధునికరించారు. ఫేజ్ టూ లో 20 స్కూల్స్ ఆధునీకరణ నిమిత్తం మంజూరు కాగా వాటిలో మూడు స్కూళ్ళు కవుతరం ఎంపీపీ స్కూల్, చింతలగుంట ఎంపీపీ స్కూల్, మామిడి కోళ్ల ఎంపీపీ స్కూల్స్ రెండు సంవత్సరాలుగా నిర్మాణంలోనే నిలిచిపోయాయి. మిగతా 17 స్కూల్ కూడారిపేర్లు జరుగుతూనే ఉన్నాయి. పాఠశాలలు నిర్మాణం కారణంగా వాటి నిర్వహణ ఆయా గ్రామాల కమిటీ హాల్ లో, అద్దె భవనాల్లో నిర్వహిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల చింతలగుంట గ్రామంలో తాటాకుపాకలో పాఠశాల నిర్వహణ జరుగుతుండగా ఎదురుగా ఉన్న మోటార్ పంపు కారణంగా విద్యుత్ షాక్ గురై ఒక విద్యార్థి మరణించాడు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు.



నిమ్రాలో మహిళకు భారీ కణితి తొలగింపు



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : స్థానిక నిమ్రా హాస్పిటల్లో అరుదైన చికిత్స నిర్వహించి మహిళ కడుపు నుండి భారీ కణితి తొలగించారు. ఈ నెల 19న విజయవాడ సింగ్‌నగర్‌కు చెందిన ముంతాజ్(45) అనే మహిళా 2 సంవత్సరాలుగా కడుపులో ఉబ్బరంగా, ఆయాసం, కడుపులో ఇబ్బందిగా ఉందని నిమ్రా హాస్పిటల్‌కు వచ్చారు. పరీక్షలు, స్కాన్ చేసి కడుపులో కణితి ఉందని నిర్ధారించారు. క్యాన్సర్ కణిత పరీక్ష నిర్వహించి, క్యాన్సర్ కణితి కాదని నిర్ధారించారు. లాపరోటమీ ఆపరేషన్ చేసి 4.6 కేజీల భారీ కణితిని తొలగించారు. డాక్టర్లు. ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ అమ్రిన్ ఆధ్వర్యంలో క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ముంతాజ్ కోలుకుంటున్నట్లు సిబ్బంది తెలిపారు. పూర్తిగా ఆరోగ్యశ్రీలో పేషంట్ నుండి ఎలాంటి డబ్బులు వసూలు చేయకుండా ఆపరేషన్ చేసినట్లు హాస్పటల్ సీఈవో తెలిపారు.

రన్నరప్ ఛాంప్స్‌కు అభినందన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌లో మొత్తం 42 విభాగాలలో పోటీలకు గానూ 22 విభాగాల్లో బహుమతులు సాధించిన క్రాంతి హైస్కూల్ విద్యార్థులు రన్నర్ అప్ ఛాంపియన్ షిప్‌ను సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అభినందన సభలో ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖాధికారి సిహెచ్.పుష్పలత పాల్గొని విజేతలను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు. క్రాంతి హైస్కూల్‌లో విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించడానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. తమ విద్యార్థులను అకడమిక్, కల్చరల్, స్పోర్ట్స్ విభాగాల్లో ముందుండేలా తర్ఫీదు ఇస్తున్నామని పాఠశాల కరెస్పాండెంట్ వెనిగళ్ళ మురళీ మోహన్ తెలిపారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళా పారిశ్రామికవేత్తలకు సహకారం అందించాలనే ఉద్దేశంతో గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌తో అమెజాన్ సంస్థ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ రీజనల్ హెడ్ కె.ప్రభు తెలిపారు. నగరంలోని గ్లోబల్ అలయన్స్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టైర్-2, టైర్ -3 నగరాల్లో మహిళలు వ్యాపార అవకాశాలకు తగిన విధంగా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా 25వేల మంది మహిళా పారిశ్రామికవత్తేలు, చేతి వృత్తుల వారికి సహకారం అందించే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలు, చేతి వృత్తుల వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పిండచే ఈకార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

జలబిందుల మహోత్సవం

పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల మహోత్సవంలో భాగంగా రెండో రోజైన శనివారం జలబిందుల మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ముందుగా ఆలయ పురోహితులు ఆంజనేయ శర్మ, వేద పండితులు కిరణ్ శర్మ లక్ష్మణ్ శర్మ దిలీప్ కుమార్ శర్మ, అర్చకులు గోపి ల ఆధ్వర్యంలో నూతనంగా తీసుకువచ్చిన ఐదు మట్టి కుండలో మున్నేరు జలాలను నింపి మంగళ వాయిద్యాలతో వేద మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు, చైర్మన్ శ్రీనివాసరావు ధర్మకర్తలు పాల్గొన్నారు.



భారాలు... నిధుల కోత

వీక్షణం

విజయవాడ నగరపాలక సంస్థ మోయలేని భారాలను మోపుతోంది. ఇప్పటికే వివిధ రూపాల్లో భారాలు మోపిన నగరపాలక సంస్థ మరిన్ని భారాలు మోపడానికి కౌన్సిల్ సాక్షిగా నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 17న విఎంసి బడ్జెట్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. అనేక అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపులే జరగలేదు. భారాలు, నిధుల కోతతో బడ్జెట్ రూపకల్పన జరిగింది. గుణదల ఫ్లైఓవర్, మధురానగర్, వాంబేకాలనీ ఆర్‌యుబిలు, ఇతర అనేక రూపాల్లో పథకాలు నిధులు లేక ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా బడ్జెట్‌లో పైసా కూడా కేటాయింపులు జరగలేదు. రానున్న ఆర్థిక సంవత్సరం (2024-25)లో పన్నులు పెంచడం, ఎంతో ముఖ్యమైన పలు ప్రాజెక్టులకు నిధుల కోత, అతి ముఖ్యమైన మరికొన్ని వర్క్సుకు సైతం 'జీరో' చూపించడం గమనార్హం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ పద్దుల కింద న్యాయబద్ధంగా రావాల్సిన (క్యాపిటల్) నిధులు, గ్రాంట్లు ఏళ్ల తరబడి రాకపోతుండటం...ఆఫీసు నిర్వహణ దగ్గర నుంచి పెద్ద పెద్ద ప్రాజెక్టు పనులు చేపట్టడానికి విఎంసి జనరల్ నిధులే శరణ్యం అన్న రీతిలో అధికార వైసిపి పాలనా తీరు నడుస్తుంది. అధికార ప్రజాప్రతినిధులు, మేయర్, ఆపార్టీ నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులను రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఎంతో ప్రధాన్యత కల్గిన రూ.460 కోట్ల స్ట్రామ్ వాటర్ డ్రైన్ స్కీమ్‌కు రూ.282 కోట్లు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన నిధులను రాబట్టే దమ్ము, ధైర్యం అధికార వైసిపి ప్రజాప్రతినిధులకు లేకపోవడంతో ఆ ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచి పోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఖజానాను భర్తీ చేసుకునేందుకు ఏడాదికేడాది వివిధ రూపాల్లో పన్నులు పెంచుతూ ప్రజల నడ్డి విరిచే చర్యలకు అధికార వైసిపి పూనుకుంటుంది.

రెవెన్యూ భారాలు : ప్రజల నుంచి వివిధ పన్నుల రూపాల్లో వసూలు చేస్తున్న వాటిని రాబోయే ఆర్థిక సంవత్సరంలో ప్రజలు మోయలేని భారాలు మోపే నిర్ణయాలు జరిగాయి. 125 కోట్లకు పైగా భారాలు వేయాలని నిర్ణయించారు. జనరల్ టాక్స్‌ల (ఆస్తి పన్ను) రూపంలో ఏకంగా అదనంగా రూ.97 కోట్లు పెంచేసి, రూ. 140 కోట్ల నుంచి 237 కోట్లు వరకు వసూలు చేయాలని టార్గెట్‌గా తీసుకున్నారు. చెత్త పన్ను రూ.12.66 కోట్ల నుంచి 18 కోట్ల వరకు పెంచి (అదనంగా రూ. ఆరు కోట్లు) వసూలు చేస్తారు. అలాగే డిఅండ్ఒ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు రూ. 3.58 కోట్ల నుంచి రూ.5.50 కోట్లకు, డ్రైనేజి పన్నులు రూ. 18.92 నుంచి 32.07 కోట్లు, పార్కుల ఎంట్రన్స్ ఫీజులు రూ.89.36 లక్షల నుంచి 2.50 కోట్లకు, స్విమ్మింగ్ పూల్ ఫీజులు రూ.48.37 లక్షల నుంచి రూ.90.46 లక్షల వరకు, వాటర్ సప్లై ఫీజులు రూ. 49.17 కోట్ల నుంచి రూ.54.97 కోట్లకు, పార్కింగ్ స్థలాలు లీజులు రూ.1.04 కోట్ల నుంచి రూ. 2.25 కోట్లకు పెంచేసి ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేయాలని విపక్షాల నిరసనల మధ్య ఈ బడ్జెట్ సమావేశంలో నిర్ణయాలు జరిగాయి.క్యాపిటల్ ఆదాయాల పద్దుల కింద చూపించిన అర్బన్ రిఫామ్స్ రూ.100 కోట్ల నిధులకు సంబంధించి ఆ స్కీమ్ గడువు గత జనవరితో ముగిసినా కానీ, కేంద్రం నుంచి నిధులు వస్తాయని బడ్జెట్ కాపీలో చూపించడం గమనార్హం. కేంద్రం నుంచి రూ.100 కోట్లు వస్తాయో లేదో తెలియదు కానీ... కౌన్సిల్ చేసిన నిర్ణయంతో అర్బన్ రిఫామ్స్ పేరుతో ప్రజలపై వివిధ రూపాల్లో భారాలు మోపడానికి మార్గం సుగమం చేసినట్లయింది. రెవెన్యూ భారాలు రూ.125.42 కోట్లు ఈ బడ్జెట్‌లో పొందుపరిచారు. స్థానిక ఎమ్మెల్యేలు సూచించిన పనులకు కూడా విఎంసి సాధారణ నిధుల ద్వారా పూర్తి చేయాలని స్థాయి సంఘం అండ్ కౌన్సిల్ ద్వారా ప్రతిపాదనలు, మేయర్ ర్యాటిఫికేషన్ తీర్మానాలు చేయడం గమనార్హం. నిధులు రాబట్టకుండా కౌన్సిల్‌పై ఎమ్మెల్యేల అజమాయిషీ పెరిగిపోతోంది. అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు (ఎసిడిఎఫ్), రోడ్డు గ్రాంట్, రోడ్డు అండ్ బ్రిడ్జీల నిర్మాణాలు, ఆర్‌యుబి, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ నిధులు, బుడమేరు ఆధునీకరణ పనులు, అర్బన్‌హెల్త్ సెంటర్ల నిర్వహణ, కాలువల సుందరీకరణ పనులు, స్రాట్ వాటర్ డ్రైనేజి నిర్మాణ పథకం రూ.282 కోట్లు తదితర ఈ పనులకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు లేకపోవడం గమనార్హం. ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నులే గతి అన్న పద్ధతిలో విఎంసి పాలనా తీరు నడుస్తుంది.

- రాజు

విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి



తరగతిగదిని పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు విజ్ఞాన సంబంధిత పుస్తకాలు కూడా చదవడం వల్ల మేధో సంపత్తి పెరుగుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని సీమ్యాట్ డైరెక్టర్ శ్రీ వి.ఎన్.మస్తానయ్య అన్నారు. శనివారం విజయవాడ పట్టణంలోని ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్ జీడీఈటీ మున్సిపల్ హైస్కూలుకు పుస్తకాలు బహూకరించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్' నిర్వహిస్తున్న 'పుస్తక మిత్ర' కార్యక్రమంలో భాగంగా దాదాపు 50 వేల రూపాయలు విలువ చేసే వివిధ రంగాలకు చెందిన తెలుగు, ఇంగ్లీషు, హిందీ పుస్తకాలు, రూ.పది వేలు నగదు బీరువాల కోసం అందజేశారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలను, తరగతి గదులను పరిశీలించారు. 'ఎన్ఆర్ఐ వాసవీ అసోషియేషన్' గ్రూప్ డైరెక్టర్ పల్లవిశ్రీరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస రావు, వరంగల్ నిట్ విశ్రాంత కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ రామారావు గారు, సౌత్ ఇండియా నయూ తాలీమ్ సభ్యులు సీపీ ప్రసాద్ గారు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లల్లో నీళ్ల విరేచనాల పట్ల నిర్లక్ష్యం వద్దు

ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ కె.రాజా అశోక్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : చిన్న పిల్లల్లో నీళ్ల విరేచనాలను నిర్లక్ష్యం చేయకూడదని, ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు మూడో కారణం నీళ్ల విరేచనాలేనని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.రాజా అశోక్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్యనర్సింగ్ హోమ్‌లో శనివారం 'పిల్లల్లో నీళ్ల విరేచనాలు' అనే అంశంపై ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నీళ్ల విరేచనాల గురించి, చికిత్స గురించి అవగాహన అత్యంత అవసరం అన్నారు.



చిన్నపిల్లల్లో మామూలుగానే ఎక్కువసార్లు మలవిసర్జన చేయడం ఉంటుందన్నారు. అవి నీళ్ల విరేచనాలు కాదన్నారు. విరోచనం నీళ్లలాగా ఉండి రోజుకు కనీసం మూడు సార్లు అయితే నీళ్ల విరోచనాల వ్యాధిగా గుర్తించాలన్నారు. నీళ్ల విరోచనాలు అవుతున్నపుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్‌ని బిడ్డకు పట్టించాలన్నారు. కొబ్బరినీళ్లు కూడా పట్టించాలన్నారు. ఒక లీటరు కాచి చల్లార్చిన నీళ్లలో ఇక ఓఆర్ఎస్ పౌడరు ప్యాకెట్‌ను మిళితం చేసి మొత్తం ఆ ద్రవాన్ని ఒక్క రోజులో తాగించాలన్నారను. ఈ కార్యక్రమానికి డాక్టర్ సమరం అధ్యక్షత వహించగా డాక్టర్ మారు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సోనీ పోర్టబుల్ స్పీకర్లు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా ఎప్పటికపుడు నూతన ఉత్పత్తులను అందిస్తున్న సోనీ ప్రత్యేకంగా పోర్టబుల్ పార్టీ స్పీకర్లను తీసుకువచ్చాయని ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని సోనీ షోరూమ్ మేనేజర్ ఈశ్వర్ కుమార్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ షోరూమ్‌లో నూతన పార్టీ స్పీకర్ల పరిచయ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీటిలో శక్తివంతమైన పార్టీ సౌండ్, 25 గంటల బ్యాటరీ బ్యాకప్‌తో రూపొందించినట్లు తెలిపారు. నాణ్యమైన ధ్వని, అద్భుతమైన బాస్‌తో ఇవి పార్టీ అనుభవాన్ని మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. వెనుక ప్యానల్‌లో ఎకో కీ కంట్రోల్‌తో పాటు కరావోకే, గిటార్‌లను అనుసంధానం చేసే విధంగా రూపొందించారని తెలిపారు. యాంబియంట్ లైటింగ్ ఫీచర్ పార్టీకి వెలుగులను అందిస్తుందని, ప్లే చేసేందుకు, ఛార్జి చేసేందుకు యూఎస్బీ కనెక్టివిటీతో ఇది లభిస్తుందన్నారు. సరికొత్త ఎస్ఆర్ఎస్ ఎక్స్వీ 500 పోర్టబుల్ పార్టీ స్పీకర్లు పర్యావరణ అనుకూల డిజైన్‌లో ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపారు.

డివైడర్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో చందర్లపాడు రోడ్డు - రామన్నపేట రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డివైడర్‌ల నిర్మాణ పనులకు ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. పట్టణంలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులతో నందిగామ పట్టణానికి నూతన శోభ సంతరించుకుందన్నారు. నవనందిగామ నిర్మాణమే తమ లక్ష్యమని, సీఎం రోడ్డు విస్తరణ, చందర్లపాడు రోడ్డు - రామన్నపేట రోడ్ల విస్తీరణ పనులు అభివృద్ధిలో కీలకంగా మారాయని తెలిపారు. డివైడర్ల ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయన్నారు. యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, నరేంద్ర, రవి పాల్గొన్నారు.

భూతద్దం భాస్కర్ చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో భూతద్దం భాస్కర్ నారాయణ చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా మురళి ఫార్చ్యూన్ రోడ్‌లోని ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో శివ కందుకూరి మాట్లాడుతూ భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రం హార్రర్ కామెడీతో కూడిన పూర్తి వినోదాత్మక చిత్రమని అన్నారు. మార్చ్ ఒకటవ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఆంధ్ర కర్ణాటక సరిహద్దులో జరిగిన హత్యలను దిష్టిబొమ్మ హత్యలుగా సాగే కథలో పోలీసులకు అంతు చిక్కని కేసుని హీరో ఎలా పరిష్కరించాడు. అనేది సినిమాలో చూడొచ్చని అన్నారు. ఒక్క క్లూ కూడా వదలకుండా హత్యలు చేసే ఓ సీరియల్ కిల్లర్ కేసుని డిటెక్టివ్ భూతద్దం భాస్కర్ నారాయణ ఎలా పరిష్కరించాడు అనేది చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు



ఆదరించాలని కోరారు. అనంతరం హీరోయిన్ రాసి సింగ్ మాట్లాడుతూ విజయవాడ నగరం నుంచి తమ చిత్రం ప్రమోషన్ కార్యక్రమం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కమెడియన్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ క్రైమ్ కామెడీ ఎంటర్టైన్మెంట్‌గా సాగే ఈ చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులను ఎంతగానో కడుపుబ్బ నవ్విస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో నిర్మాతలు శశిధర్, కార్తీక్ పాల్గొన్నారు.